# న్యూ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**– ఆర్థికంగా వెనుకబడిన చిన్నారుల కోసం డాక్టర్ సురేష్ రామాల పర్యవేక్షణలో ఉచిత వైద్య పరీక్ష మరియు మందులు పంపిణీ**




**ఇది కద నిజం,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో హైస్కూల్ లో సత్తుపల్లి పట్టణంలో ప్రసిద్ధి చెందిన పిల్లల వైద్య నిపుణులు న్యూ స్టార్ చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ సురేష్ రామాల (ఎం డి. పీడియాట్రిక్స్,) న్యూ స్టార్ట్ చిల్డ్రన్ హాస్పిటల్ ఫౌండేషన్ వారు దమ్మపేట మండలం ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. న్యూ స్టార్ మేనేజర్ ఎర్రంశెట్టి రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. దమ్మపేట మండలం పరిధిలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత ఆరోగ్య అవగాహన మరియు వైద్య పరీక్షలు మెగా శిబిరం అత్యంత విజయవంతమైనది. ఈ శిబిరంలో ముఖ్యంగా చిన్నారులు విద్యార్థులు మరియు వాళ్ళ తల్లిదండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర పరీక్షలు నిర్వహించారు. ఈ అరుదైన ఉచిత వైద్య అవకాశాన్ని దమ్మపేట పరిసర ప్రాంతాల నుంచి వచ్చి ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. ఈ శిబిరం దాదాపు 250 మందికి పైగా పిల్లలు విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ సురేష్ రామాల నేతృత్వంలోని అనుభవజ్ఞులైన వైద్య బృందం స్వయంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చిన్నారులకు ఆరోగ్య సలహాలు అందించారు. ఆరోగ్య పరీక్షలో పూర్తయిన తర్వాత అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు మెరుగైన ఆరోగ్యం జీవనశైలి పై విలువైన సలహాలు అందించారు. మా లక్ష్యం నెరవేరింది. ఈ సందర్భంగా న్యూ స్టార్ మేనేజర్ ఎర్రంశెట్టి రవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోనే ప్రజలకు ముఖ్యంగా చిన్నపిల్లలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతోనే ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహించాం ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది చిన్నారులు ఆరోగ్య సమస్యలు గుర్తించి పరిష్కరించగలిగినాము అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దమ్మపేట హైస్కూల్ హెచ్ఎం ఉషారాణికి మరియు గ్రామ పెద్దలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**– ఏఈ రాజేంద్ర ప్రసాద్**



**ఇది కద నిజం,**
దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని 33/11కేవి నాగారం సబ్-స్టేషన్ 11 కేవి బండ్లగూడ ఫీడర్ పరిధిలోని చెట్ల కొమ్మల తొలగింపు, ఫీడర్ మరమ్మత్తుల కారణంగా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజేంద్ర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్మెంట్లు, కేఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామ కృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐకామ్ కంపెనీ, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఈడెన్ గార్డెన్, ఆర్జికే వై-జంక్షన్, ఎన్జిఆర్ కాలనీ, వీఆర్ఆర్ ఫేజ్ 1, 2, ఇందిరమ్మ కాలనీ, కేఎల్ఆర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు, వీఆర్ఆర్ హెూమ్స్, పద్మజ ఎన్‌క్లేవ్, సెయింట్ అడ్రూ స్కూల్, లక్ష్మీ గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజీ నగర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ వినియోగదారులకు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

# "ప్రపంచ వికలాంగుల దినోత్సవము - 2025" కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులను సత్కరించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు






**ఇది కద నిజం,**
పట్టణ వికలాంగుల సాధికారికా కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి జోనల్ ఆఫీస్ లో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో 24 సర్కిల్ పరిధిలో నిర్వహించిన "ప్రపంచ వికలాంగుల దినోత్సవము - 2025" కార్యక్రమంలో పాల్గొని దివ్యాంగులను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ఇవ్వడం జరిగింది అని, అలానే ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 వ తేదీన జరుపుకుంటారు అని, దీన్ని యునైటెడ్ నేషన్స్ సంస్థ 1992 లో ప్రారంభించబడినదని, "సమాజ అభివృద్ధికి తగిన, వికలాంగులకు అనుకూలమైన సమాజాన్ని ఏర్పరచడం". ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అని, వికలాంగుల హక్కులు, గౌరవం, సమాన అవకాసాలు, సమాజంలో పూర్తి మెరుగైన భాగస్వామ్యాన్ని పెంచడం. వికలాంగులు ఎదుర్కొనే సమస్యలు, అనేక సవాళ్లు, అవకాసాల లోటు, అందుబాటు లోపం, విద్యా, ఉద్యోగ, ఆరోగ్య, సామాజిక మద్దతు లో భాగంగా, అందరూ భాగస్వామ్యంగా ప్రభుత్వం, సంస్థలు, వ్యక్తులు కలిసి వికలాంగుల కోసం సమన్వయం, మద్దతు, అవకాశాలు కల్పించాలి అని కార్పొరేటర్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమాదేవి, కూకట్పల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వర్లు, పట్టణ స్థాయి వికలాంగుల ఫెడరేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి, సెక్రటరీ బాలాజీ, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ పాపన్న గౌడ్, ముస్తఫా, సుజాతా, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయం : ఎమ్మెల్యే జారే



**ఇది కద నిజం,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కేవలం 25 సంవత్సరాల వయస్సులోనే తన అమూల్యమైన ప్రాణాలను అర్పించి అమరుడైన మహానుభావుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలతో అభిషేకించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. ఆయన వంటి వీరుల ధైర్యసాహసాలు రాష్ట్రం కోసం చేసిన పోరాటం ఈరోజు ప్రతి తెలంగాణ వ్యక్తికి గర్వకారణమన్నారు. వారి కలల తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం మనందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగవైక్యం హిందూ ధర్మానికి అడ్డు కాదని నిరూపించిన వీరేంద్ర

**– అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో వీరేంద్రను సన్మానించిన**
**– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**ఇది కద నిజం,**
శరీరంలో లోపాన్ని చూసి జాలిపడటం కాదని, వారి ఆత్మ విశ్వాసం చూసి స్ఫూర్తి పొందాలని, వైఖల్యం ఒక స్థితి మాత్రమేనని విజయానికి అడ్డంకి కాదని, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హిందు సనాతన ధర్మమే ప్రాణంగా భావిస్తు నేడు యువతరానికి ఆదర్శనంగా నిలుస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన మఠం సోమేశ్ కుమారుడైన మఠం వీరేంద్ర. అతని ప్రచార భక్తి అమోఘం అని బుధవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సీతారాముల చిత్ర పఠంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యంగుడైనా మఠం వీరేంద్ర అధ్యాత్మిక యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. హిందూ సమావేశాలు, సభలు ఎక్కడ జరిగిన కూడా నేను దివ్యాంగుణ్ణి అని చూడకుండా వెళ్లి అక్కడ హిందూ ధర్మం ఐక్యతను చాటుకుంటున్నారు. హైందవ ధర్మమే నా ప్రాణమని నా అంగ వైఖల్యం నా ధర్మానికి అడ్డు కాదని దిగులు పడక ముందుకు సాగుతున్న మఠం వీరేంద్ర మనందరికీ ఆదర్శం అన్నారు. సామాజిక మాద్యమాల్లో కూడా హిందూ ధర్మం గొప్ప తనాన్ని ప్రపంచానికి తెలియజేస్తుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జంగం సమాజం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మఠం సోమేశ్, బీజేపీ జిల్లా కోశాధికారి ఉప్పల మధు, కిషాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాలకొల్లు వెంకట్ రాంరెడ్డి, మఠం వీరేంద్ర తల్లి పుష్పాంజలి పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**ఇది కద నిజం,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యా వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎంపీడీవో, ఎంఈఓ పాల్గొన్నారు. స్థానిక ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు వైకల్యం శాపం కాదని అందరు విద్యార్థుల తో పాటు సమానంగా దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని తెలియజేయడం జరిగింది. తదుపరి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్లు రవికుమార్, పద్మ, కనక దుర్గ, నాగలక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతోనే అనేకమంది పార్టీలో చేరుతున్నారు : ఎమ్మెల్యే జారే



**ఇది కద నిజం,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామం నుంచి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకం వ్యక్తం చేస్తూ ఈ రోజు గండుగులపల్లి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో పార్టీలో చేరడం తమకు మరింత శక్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**ఇది కద నిజం,**
ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కాప్రా మున్సిపల్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాప్రా సర్కిల్ లో ఉన్న కార్పొరేటర్లు అందరూ హాజరై అర్హులైన వికలాంగుల సంఘాలకు రూ.40 లక్షల రూపాయల ఋణాలను చెక్ రూపంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మావతి మేడమ్ చేతుల మీదుగా అందించారు. అలాగే ఆటల పోటీలలో గెలుపొందిన 26 మందికి బహుమతుల ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ప్రతినిధులు ఐన అంకాలప్ప , రవీందర్ రెడ్డి,బాబు జాని,చంద్ర శేఖర్, నరసింహా,ఆంజనేయులు, జి హెచ్ ఎం సి యు సి డి సెక్షన్ నుండి సి ఓస్, వి ఆర్ పి లు పాల్గొన్నారు,ఇంకా ఈ కార్యక్రమంలో 500 మందికి దుప్పట్లు పంపిణీ,500 మందికి భోజన సదుపాయం వివిధ ఎన్ ఓస్ నుండి కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా వికలాంగులు పాల్గొని విజయవంతం చేశారు.

